# ఈగా ఈగా ఈ ఊరు పేరేమిటి!

టంకశాల అశోక్



సూర్యుడు లేడు. చంద్రుడు లేడు. చుక్కలు లేవు. వీధి దీపాలులేవు ఇళ్ళలో లైట్లు లేవు- వేరే ఎవ్వరూ లేరు.

కుంభవర్షం కురియడం లేదు, పెనుగాలి వీయడం లేదు.

ఊరంతటా మెరుగుళ్లు. దూరంనుండి ఊళలూ ఎవర్నీ భయపెట్టడం లేదు.

రాత్రివలన ఏర్పడిన ఆ చీకటిలో, ఒక పెద్ద బోర్డు కింద కూలడం ఎవరికీ కని పించదు, చప్పుడైంది. వేరే ఎవరూ విన లేదు.

వంతెన దగ్గర ఓ అరడజనుదాకా బీడీలా. చుట్టలో వెలిగినై. ఆ వెలిగిన వాటికే వినబడేట్లు వీధి మొదట్లో నవ్వులు. నవ్వులు గోడలదగ్గరకు నడిచినై. వాటి చేతుల్లో రంగుడబ్బాలు.

"కృష్ణారావ్ నగర్, కృష్ణారావ్ నగర్ వెల్‌కమ్స్ యూ."

బీడీలు. చుట్టలకంటే ఎంతో పొడవుగా. బలంగావున్న కర్రలు. రంగు డబ్బాలు. బ్రష్ల పనిముట్లవాళ్ళను ఇళ్ళకు తీసి కెళ్ళినై.

* * *

ఆ ఇళ్ళు కృష్ణారావ్ కట్టించినవే మరి. రెండేళ్ళ క్రితం ఇక్కడే ముండేది మరి! లెక్క బెట్టడానికి ఒక పూట పట్టే అన్ని చింతలు. లెక్కబెట్టాలంటే వీలేనన్ని బొందలు, అక్కడో గుడిసె, ఇక్కడో చెట్టుకింద నంసారం అంతే.

ఇప్పుడు వాటిప్రక్క. కృష్ణారావ్‌గారి సిమెంటు ఫ్యాక్టరీ వల్ల లేచిన క్వార్టర్సే లెక్కకు 372 ఉన్నాయి. కంపెనీ కింద రెండు వందల ఎకరాలమీద మరెంతోగాని ఆ మొత్తం ఉంది.

తతిమ్మా "రెండొందల ఎకరాల దాకా"ను కూడా కృష్ణారావ్ కొనేసేట్లు ఒప్పించలేక పోయాడు చంద్రారెడ్డి. అందుకు చాన్నాళ్లు తీవ్రంగా విచారించి. ఇప్పుడెంతో సంతోషిస్తున్నాడు.

ఆయన పేపరు ఫ్యాక్టరీ క్వార్టర్సు తొందరగానే లేస్తున్నాయి.

* * *

మరేమో ఉదయం ఊరి వాళ్ళకు మాత్రం వీధి మొదట్లో "చంద్రారెడ్డి నగరు" అన్న బోర్డు కనిపించింది. బయటి నుండి వస్తున్నవాళ్ళతో గోడలు. 'చంద్రారెడ్డి నగర్ వెల్ కమ్స్ యూ" అన్నాయి.

"నిన్న ఇక్కడ ఏ బోర్డు ఉండెను" అన్న సబ్జెక్టుమీద పిల్లలు తర్జన భర్జనలు మొదలుపెటారు. తెలివికలవాళ్ళేమో 'రేపు ఏది యుండగల' దని ఆలోచించసాగారు.

* * *

హైదరాబాదు నుండి ఇక్కడకు వచ్చే ముందు. ఆరేడుమైళ్ళ దూరాన రెండుగా చీలిన రోడ్డులో. ఏ చీలిక ఇటు వస్తుందో తెలుసుకోవలసి ఉంటుంది.

తెలుసుకునే వెళదాం. గుడ్డిగా వెళ్ళి వెనక్కి రావడమెందుకనుకున్న ఆ కారు బాబు. దూరంగా వెళుతున్న ముసలాయన్ని పిలిస్తే — నడిచిరాకూడదూ — పరిగెత్తుకొచ్చాడు.

"కృష్ణారావ్ నగర్ అటా, ఇటా?"

తెలిసినా గుర్తుకు రావడం లేదన్నట్లనిపించలేదు. తెలియదన్నాడు.

ఈ వెధవ చంద్రారెడ్డి నగర్ గ్రూప్ అనుకున్నాడు కారుబాబు.

"చంద్రారెడ్డి నగర్ ఇటేకదా" ఓ వేపు చూపించాడు.

తెలిసినా గుర్తుకు రావడం లేదన్నట్లనిపించలేదు. తెలియదన్నాడు.

అసలే ఆశ్చర్యపోతున్న ఆ అమాయకుడు. "మీరు తోవ తప్పినట్టున్నా"రని ముసలాయ ననేసరికి చిరాకుపడ్డాడు.

అక్కడున్న రెండు గ్రూపుల సంగతి చెప్పాడుకాని; యీ రెండు రోడ్లమాట చెప్పిచావలేదు కృష్ణారావు తనకు— అందుకిప్పుడు కోపం వచ్చింది.

"సిమెంటు కంపెనీ ఉన్నదీ. పేపరు మిల్లు కట్టున్నదీ యిటుదిక్కు కాదా" అన్నాడు తీవ్రంగా.

ఓ. ఎప్పుడో తెలిసింది. చూపించాడు "అటు" అని.

"మరి అప్పటినుండి తెలవదు తెలవదని నాటకమాడుతున్నావేంది. అక్కడ బోర్డు కూడా రాసి ఉంటది."

"అవన్నీ మాకే మెరుకనయ్యా. మేం దాన్ని చింతలగూడెమంటం" అన్నాడు ముసలయ్య."బోర్డుడుంటేందిదొరా.మాకు సదువా సదా. మీ అసుంటోండ్లకు చెప్తానికన్న వస్తే బాగుండు" అని వెళ్ళిపోతుంటే, "అరె! మంచి జోకు వేశాడే ముసలోడు" అనియాక్సిలేటర్ తొక్కాడు చింతలగూడెం వెళ్ళాల్సిన తను. ★


# నూతన సంవత్సర పాప్యులారిటీ పోటీ

## వేలకొలదీ రూపాయలలో ఆకర్షణీయ బహుమతులు

ఎంట్రీ ఫీజు లేదు - మీరు బహుమతిని గెలుపొందగలరు.



మొదటి బహుమతి : ఒక స్కూటరు వెస్పా లేక ఆల్విన్ రిఫ్రిజిరేటర్. రెండవ బహుమతి : ఒక టేపు రికార్డరు. లేక ఆటోమాటిక్ కెమెరా లేక రేడియోగ్రాం. మూడవ కన్సొలేషన్ బహుమతి: (200) కు పైగా తోషిబా సూపర్ డీలక్స్ జపాన్ మాదిరి తయారీ 3 బ్యాండ్ ఆల్ వరల్డ్ ట్రాన్సిస్టర్లు ధర : రు. 275/—. నాల్గవ బహుమతి : (10) విక్టర్ జూనియర్ జపాన్ మాదిరి తయారీ 3 బ్యాండ్ ఆల్‌వరల్డ్ ట్రాన్సిస్టర్ ధర : రు. 250/—.

### మీరు చేయవలసినది

9 (తొమ్మిది) నుంచి 24 (ఇరువది నాలుగు) వరకు గల అంకెలను నిలువుగా. అడ్డముగా. అయిమూలగా ఎటుకూడినా మొత్తము 66 (అరువది ఆరు) వచ్చునట్లు ఒక అంకెను ఒకేసారి ఉపయోగించి పై ఖాళీ గడులను పూరించవలయును.

ఎంట్రెన్స్ ఫీజు లేదు. ఇది ఒక పాప్యులారిటీ పోటి మాత్రమే.

ఆఖరి పోస్టింగ్ తేదీ : 25-3-73. ఫలితం తేదీ : 30-3-73

సహాయము కొరకు 38 మొత్తముగల నమూనా.

| | | | |
|---|---|---|---|
| 13 | 3 | 16 | 6 |
| 4 | 8 | 15 | 11 |
| 14 | 10 | 5 | 9 |
| 7 | 17 | 2 | 12 |

పోటీకి నిబంధనలు : (1) సాదా కాగితము ఉపయోగించాలి. (2) సవరణలు. దిద్దులు. కటింగులుకల ఎంట్రీలు అంగీకరించబడవు. (3 ప్రమోటర్ల తీర్మానము ఖాయమైనది మరియు చట్టబద్ధముగా న్యాయమైనది. ఈ పోటి విషయములో ఇది ఒక ముఖ్యమైన షరతు. (4) ఎంట్రీలయొక్క సక్రమము మా అఫిషియల్ సీల్డు సొల్యూషన్‌తో సరిపోల్చి ఖచ్చితముగా చూడబడును. నగదు బహుమతి ఇవ్వబడదు. (5) మొదటి బహుమతి : (1) అఫిషియల్ సొల్యూషన్‌తో సక్రమముగా వున్నట్లు కనుగొనబడిన దానికి ఇవ్వబడును. (6) రెండవ బహుమతి : (1) పైన అడ్డముగావున్న మూడు వరుసలతో సమానముగా వున్నదానికి ఇవ్వబడును. (7) మూడవ కన్సొలేషన్ బహుమతి: (200) మా అఫిషియల్ సొల్యూషన్‌తో ఏ వరుసతోనైనా. సంఖ్యతో నైనా. సమానముగా వున్నదానికి ఇవ్వబడును. (8) నాల్గవబహుమతి: డ్రాలో ప్రమోటరుకు సంతృప్తినిచ్చిన పది(10) ఎంట్రెంట్స్‌కు ఇవ్వబడును. (9) ఫలితములు రాగానే గెలుపొందిన వారికి సదరు బహుమతులు పొందుటకు పోస్టేజీ. ప్యాకింగ్. లైసెన్సు ఫీజు చెల్లించుటకు తెలియపరుచబడును. (10) 3వ మరియు 4వ బహుమతి పొందినవారుకూడా పైన తెల్పిన ఖర్చులతో కూడా ట్రాన్సిస్టరు ఖరీదులో సగం చెల్లించాలి. మరియు మా నిబంధనలకు.షరతులకు లోబడి వుండాలి. (11) ఫలితములు ప్రకటించిన వెంటనే లైసెన్సు ఫీజు వగైరా చెల్లించేందుకు గెలుపొందినవారికి ఉత్తరం పంపబడును. (12) ఫలితములు పొందుటకు 45 పైసల పోస్టలు స్టాంపులు పంపాలి. (13) ఒక కుటుంబము ఒక ఎంట్రీ మాత్రమే పంపాలి. (14) అడ్రసు ఇంగ్లీషు లేదా హిందీలో వ్రాయాలి. (15) కటింగ్ లేక నిబంధనల కాపీ భవిష్యత్తులో ఉపయోగారము ఉంచుకోండి.

Controller Contest:

**ROLEX INDIA (W—66)**

P. BOX 1574, DELHI-6.